విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 17,డిసెంబర్ 2023

సీపీఐ నుంచి రాముడు సస్పెండ్

మాట్లాడుతున్న సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ఎన్‌ రసూల్

విశాలాంధ్ర - కోడుమూరు : సీపీఐ పార్టీ నియమ, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినందుకు ఆ పార్టీ పట్టణ కార్యదర్శి ఏ రాముడును పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి, నియోజకవర్గ ఇన్చార్జ్ ఎస్ఎన్ రసూల్ ప్రకటించారు. ఈ మేరకు శనివారం ఆయన కోడుమూరు పట్టణంలోని స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో మండల కార్యదర్శి రాజు,వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి శేషుకుమార్ యాదవ్ లతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎన్ రసూల్ మాట్లాడుతూ ఆర్థికపరంగా అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న రాముడును క్రమశిక్షణ చర్యల్లో భాగంగా పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. గత కొంతకాలంగా రాముడు పార్టీ వ్యతిరేక కార్యకలాపాలను కొనసాగిస్తున్నారని ఆరోపణలు రావడంతో,ఆయనపై ఉన్న ఆర్థిక ఆరోపణల అంశాలన్నీ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ,జిల్లా కార్యదర్శి గిడ్డయ్యల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. జిల్లా పార్టీ ఆదేశాల మేరకు పట్టణ కార్యదర్శిగా ఉన్న రాముడును సస్పెండ్ చేస్తూ,ఆయన సభ్యత్వాన్ని కూడా రద్దు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.అయితే జిల్లా పార్టీ నాయకత్వం ఆదేశాల మేరకు త్వరలోనే పార్టీ పట్టణ నూతన కమిటీ ఎన్నిక నిర్వహిస్తామని,అంతవరకు పట్టణ సహాయ కార్యదర్శిగా ఉన్న మధు పార్టీ బాధ్యతలు నిర్వహిస్తారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మునిస్వామి, ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి మద్దూరు రాముడు, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయకార్యదర్శి రంగస్వామి,హమాలి సంఘం నాయకులు ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

18న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మిగనూరుకు రాక

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బి.గిడ్డయ్య

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : ఎమ్మిగనూరు పట్టణంలో ఈనెల 18,19 తేదీలలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఏఐకేఎస్ జిల్లా పదవ మహాసభలు నిర్వహించడం జరుగుతుందని,మొదటిరోజు 18వ తేదీన బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని ఈ బహిరంగ సభకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కే.రామకృష్ణ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు రామచంద్రయ్య, ప్రసాద్, ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరుగుతుందని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బి.గిడ్డయ్య తెలిపారు. అనంతరం సీపీఐ కార్యాలయంలో రైతు సంఘం ఆహ్వాన సంఘం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బి.గిడ్డయ్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆహ్వాన సంఘ సమావేశం స్థానిక సీపీఐ ఆఫీసు నందు జరుపుకోవాలని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కామ్రేడ్ బి.గిడ్డయ్య పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందని ఆయన తెలిపారు. ప్రధానంగా పశ్చిమ ప్రాంతంలో వర్షా లేక అనవృష్టి,అతివృష్టి వల్ల రైతులకు పంటలు చేతికి రాక పొలాల్లోనే వెళ్లిపోయి ఇతర ప్రాంతాలకు కడప చేతబట్టి సుదీర ప్రాంతాలకు వలసలు వెళ్లడం జరుగుతుందని ప్రధానంగా ఈ ప్రాంతంలో ఉన్న ఆర్డీఎస్ కుడికాలువ,గుండ్రేవుల ప్రాజెక్టు,వేదవతి ప్రాజెక్టు, నిర్మాణం పూర్తి చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఖరీఫ్ సీజన్లో వర్షాలు లేక రైతులు వేసిన పంటలు నష్టపోయిన సందర్భంలో కర్నూలు జిల్లా రైతులను ఆదుకోవాలని రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించి,కలెక్టర్ ముట్టడి కార్యాలయం నిర్వ హించి ఈ జిల్లాలో 24 మండలాలను కరువు మండలాలుగా ప్రభుత్వం ప్రకటించడం జరిగిందని వారు తెలిపారు. రైతు సంఘం జిల్లా మహాసభల సందర్భంగా 18వ తేదీన భారీ బహిరంగ సభను నిర్వహిం చడం జరుగుతుందని ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ గారు, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు రామచంద్రయ్య, ప్రసాద్ పాల్గొనడం జరుగుతుందని, కబడ్డీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున రైతుల పాల్గొని విజయంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి జి.రంగన్న, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి తిమ్మయ్య, సిపిఐ మంత్రాలయం నియోజవర్గ నాయకులు భాస్కర్ యాదవ్,పార్టీ ప్రజాసంఘాల నాయకులు బజారి, ఏఐటీయూసీ తాలూకా అధ్యక్షుడు వీరేష్ సిపిఐ మండల సహాయ కార్యదర్శి రాజు,ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జిల్లా సహాయ కార్యదర్శిలు విజయేంద్ర, తామస్, పార్టీ నాయకులు మల్లికార్జున గౌడ్, సుంకన్న,సునీల్, తదితరులు పాల్గొన్నారు.

ప్రియురాలిని చంపి ప్రియుడు ఆత్మహత్య

విశాలాంధ్ర - కర్నూల్ క్రైమ్ : కర్నూల్ నగరంలోని వుడ్ల్యాండ్స్ లాడ్జిలో రూమ్ నెంబర్ 210 లో ప్రియురాలిని చంపి ప్రియుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం వెలుగు చూసింది. ఈ సందర్భంగా కర్నూల్ మూడో పట్టణ పోలీస్ స్టేషన్ సిఐ మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ నందికొట్కూరు లోని హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన విజయకుమార్ నందికొట్కూర్ కు చెందిన రుక్సానా బేగం మధ్య వివాహ వివాహేతర సంబంధం ఉన్నట్లు ఈ క్రమంలో రెండు రోజుల క్రితం నగరంలోని ఉడ్ల్యాండ్స్ లాడ్జిలో రూమ్ నెంబర్ 210 లో విజయ్ కుమార్ అద్దెకు తీసుకున్నాడు. రెండు రోజులుగా వారు గది నుండి బయటకు రాకపోవడంతో లాడ్జి సిబ్బంది పోలీసులకు సమాచారం ఇచ్చారు.శనివారం ఉదయం పోలీసులు లాడ్జి కొచ్చి పరిశీలించినప్పుడు రుక్సానా బేగం రక్తపు మడుగులో పడి ఉండడం గమనించారు. విజయ్ కుమార్ ఆమె పక్కనే పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడినట్లు గుర్తించారు. లాడ్జి 210లో మూడో వ్యక్తి ఎవరు లోపటికి వెళ్ళటానికి అవకాశం లేదు కాబట్టి సంఘటన వద్ద పరిస్థితిని బట్టి ప్రియురాలని చంపి ప్రియుడు ఆత్మహత్య చేసుకుని ఉండవచ్చని పోలీసులు నిర్ధారణకు వచ్చారు. విజయ్ కుమార్ నగరంలోని ఓ ప్రైవేట్ కంపెనీలో అకౌంటెంట్గా పని చేస్తున్నట్లు అక్రమ సంబంధమే ఈ ఘటన కారణంగా ప్రాథమికంగా తేల్చిన మూడో పట్టణ సీఐ మురళీధర్ రెడ్డి వెల్లడించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతురాలు ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నట్లు భర్త మహబూబ్ బాషా నందికొట్కూరులో కార్పెంటర్ గా పని చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

విశాలాంధ్ర - పత్తికొండ : పట్టణంలోని ఆదర్శ జూనియర్ కళాశాలలో ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్న బి. తేజేశ్వర్ ఎస్ జి ఎఫ్ యు-19 విభాగంలో జిల్లా స్థాయి నుండి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ విక్టర్ సామ్యూల్ తెలిపారు. ఈనెల 12వ తేదీ నుండి 14వ తేదీ వరకు నరసరావుపేటలో డీ ఎస్ ఏ స్టేడియంలో జరిగిన ఎస్ జి ఎఫ్ యు-19 అథ్లెటిక్స్ పోటీలలో4 ,,400 మీటర్స్ రిలే పరుగు పందెంలో గోల్డ్ మెడల్ సాధించి మహారాష్ట్రలో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థి తేజేశ్వర్ ను పిడి. రాజశేఖర్ నాయక్, కళాశాల అధ్యాపక బృందం అభినందించారు.

విద్యార్థికి బంగారు పతకం

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : మండలంలోని ఆరెకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యను అభ్యసిస్తున్న రాజు అనే విద్యార్థి నంద్యాల జిల్లాలో ఈనెల11 నుంచి 14 వరకు మున్సిపల్ ఉన్నత పాఠశాల నందు రాష్ట్ర స్థాయి త్రోబల్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకం పొందడంతో ప్రధానోపాధ్యాయులు సుబ్రహ్మణ్యం ఉపాధ్యాయ బృందం విద్యార్థిని శనివారం ఆరెకల్ జిల్లా పరిషత్ పాఠశాలలో అభినందించారు. విద్యార్థి ఉత్తమ ప్రతిభ కనబరిచే విధంగా కృషిచేసిన వ్యాయామ ఉపాధ్యాయురాలు కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థి పోటీల్లో పాల్గొని జాతీయ స్థాయికి ఎదగి పాఠశాలకు మంచి పేరు గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థికి ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల ఆశీస్సులు ప్రోత్సాహం ఎంతగానో అవసరమని ప్రధానోపాధ్యాయుడు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ,సుశీల పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ తనిఖీ

విశాలాంధ్ర - ఆస్పరి : మండల కేంద్రంలోనే స్థానిక పోలీస్ స్టేషన్‌ను పత్తికొండ డిఎస్పి శ్రీనివాసురెడ్డి శనివారం తనిఖీ చేశారు. మొదటి సారి పోలీస్ స్టేషన్‌కి వచ్చిన సందర్భంగా పోలీస్ సిబ్బందితో పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పెండింగ్‌లో ఉన్న కేసుల ఫైల్స్, రికార్డులను పరిశీలించారు. అలాగే నేరాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు విధుల్లో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, పోలీస్ స్టేషన్‌కి వచ్చే వారితో మర్యాదగా మెలాగాలన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా గ్రామాల్లో గస్తీ పెంచాలని అన్నారు. ప్రజల రక్షణే ధ్యేయంగా పోలీసులు విధి నిర్వహణలో ముందుండాలన్నారు. ఈ తనిఖీలో ఆలూరు సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై వరప్రసాద్ లు పాల్గొన్నారు.

తల్లి తండ్రులను కోల్పోయి అనాథలుగా చిన్నారులు

విశాలాంధ్ర - దేవనకొండ : మండలం లోని తెర్నేకల్ గ్రామనికి చెందిన బోయ సత్యన్న భార్య రంగవేణి అనుకోకుండా శనివారం మరణించడం చాలా బాధ కరమైన విషయం, రంగవేణి కి ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుమారుడు సందీప్ ,కూతురు మమత, తండ్రి గత రెండు సంవత్సరాల క్రితం అనారోగ్యం తో మరణించాడు. తల్లి పెద్ద దిక్కుగా ఉన్న సందర్భంలో ఇప్పుడు తల్లిని కూడా కోల్పోయారు. ఇక పిల్లలకు పెద్ద దిక్కు ఎవరు, పిల్లలకు కుటుంబ పోషణ ఎలా ఏమి చెయ్యాలో దిక్కుతోచన స్థితి లో ఉన్నారు.ఎవరైనా దాతలు సహాయా సహకారాలు చేస్తే బాగుంటుందని గ్రామ ప్రజలు కోరుతున్నారు. విషయం తెలుసుకున్న టిడిపి నాయకులు దాసరి లతీఫ్ 3000 రూపాయలు దహన సంస్కారాలకోసం ఇచ్చారు. తల్లి తండ్రులను కోల్పోయిన పిల్లలకు దేవుడు మనో ధైర్యం ఇవ్వాలన్నారు.

బీసీల అభ్యున్నతి టీడీపీతోనే సాధ్యం

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : బీసీల అభ్యున్నతి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు.శనివారం నగరంలోని మౌర్య ఇన్‌లో టీడీపీ వీరశైవ సాధికార కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న బీసీ భరోసా బాట కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను టీజీ భరత్ ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ పార్టీ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు వీరశైవ సాధికార కమిటీ నేతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు.వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలిస్తేనే ప్రజలకు భవిష్యత్తు ఉంటుందన్న ప్రధాన అంశాన్ని ప్రజలకు వివరించాలన్నారు. వీరశైవ కమిటీతో పాటు ఇతర కమిటీలు కూడా ముందుకు వచ్చి స్వతహాగా కార్యక్రమాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. అనంతరం రాష్ట్ర వీరశైవ సాధికార కమిటీ కన్వీనర్ శివరాజు మాట్లాడుతూ కర్నూల్లో టి.జి భరత్ గెలిస్తే నగరం బాగుపడుతుందన్నారు. ప్రజలకు మంచి భవిష్యత్తు కావాలంటే టిడిపిని గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్, నేతలు మల్లికార్జునప్ప, గంగాధర శాస్త్రి, చంద్రశేఖరప్ప, నవీన్, దామోదర్, కుమార్, మహేష్, శంకరయ్య, రాజేంద్రప్రసాద్,పాల్గొన్నారు.

ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేస్తామని ఏటా జాబ్ క్యాలెండర్ చేస్తామని చెప్పి నిరుద్యోగులను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మోసం చేశారని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసులు, కారుమంచి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి మహేంద్ర,ఎన్ఎస్‌యు ఐ జిల్లా అధ్యక్షులు వీరేష్ , ఏఐఎస్ఏ జిల్లా సహాయ కార్యదర్శి పవన్ లు విమర్శించారు. శనివారం సిఆర్‌భవన్ నందు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరేళ్ల నుంచి ఒక్క డిఎస్సి నోటిఫికేషన్ కూడా రాలేదని టిటిసి, బీఈడీ చేసిన నిరుద్యోగులు ఎన్నో ఆశలతో ఎదురుచూస్తున్నఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయడం లేదన్నారు. ఎన్నికల సందర్భంగా నిరుద్యోగుల ఓట్ల కోసం కాకుండా ఉద్యోగాల భర్తీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. గ్రూప్ 1 మెయిన్ పరీక్ష కోసం నిరుద్యోగులు నూతన సిలబస్ లో కోచింగ్ తీసుకున్నారని అయితే ఇప్పుడు ఏపీపీఎస్సీ పాత సిలబస్ లో పరీక్షలు నిర్వహిస్తామని గందరగోళం సృష్టించేందుకు ప్రయత్నం చేస్తుందని నూతన సిలబస్ లోనే పరీక్షలు నిర్వహించాలని వారు కోరారు. ప్రభుత్వ ఉద్యోగాలు పోటీ పరీక్షలకు వయో పరిమితి 42 సంవత్సరాల నుంచి 44 సంవత్సరాల పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలపై చర్చించి రాష్ట్ర ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేసి వాటి భర్తీకి వెంటనే నోటిఫికేషన్లు ఇవ్వాలని కోరారు. 2019 ఎన్నికల ముందు నిరుద్యోగ యువతకు అనేక హామీలు ఇచ్చి అమలు చేయకుండ గత నాలుగు సంవత్సరాల నుండి నిరుద్యోగులు వివిధ రూపాల్లో ఆందోళన చేస్తున్నప్పటికీ పట్టించుకోని వైసీపీ ప్రభుత్వం ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా తూతూ మంత్రంగా కేవలం 897 గ్రూప్ -2 పోస్టులకి నోటిఫికేషన్ ఇచ్చి నిరుద్యోగులను మోసం చేస్తుందన్నారు. ఈ ఆరు నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయకపోతే విద్యార్థి ,యువజన సంఘాల ఆధ్వర్యంలో నిరుద్యోగులలో చైతన్యం కలిగించి వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించడానిక సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ నగర నాయకులు చంటి,సురేంద్ర, నాభి ఏఐఎస్ఎఫ్ నగర నాయకులు అశోకు, రామచంద్ర , పిడిఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు రమణ తదితరులు పాల్గొన్నారు.

కరువు సహాయక చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : జిల్లాలో కరువు సహాయక చర్యలు చేపట్టాలని సీపీఐ జిల్లా కార్య దర్శి గిడ్డయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రమైన పెద్దకడబూరులోని సీపీఐ కార్యాలయం నందు సీపీఐ , రైతు సంఘం నాయకులు,కార్యకర్తల సమావేశం సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్, మండల కార్యదర్శి వీరేష్, రైతు సంఘం తాలూకా కార్యదర్శి ఆంజనేయ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో కొన్ని మండలాలను మాత్రమే కరువు మండలాలుగా ప్రకటించి,కొన్ని మండలాలను ప్రకటించక పోవడం దారుణమన్నారు. జిల్లాలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి కరువు సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కేవలం 2 హెక్టార్లకు మాత్రమే నష్టపరిహారం ఇస్తామని చెప్పడం సరైంది కాదని రైతులు ఎన్ని ఎకరాలు సాగు చేస్తే అన్ని ఎకరాలకు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. ఖరీఫ్ సీజన్ లో వర్షాభావ పరిస్థితుల కారణంగా రైతులు వేసిన పంటలు పండక రైతులు తీవ్రంగా నష్టపోయి అప్పుల ఊబిలో కూరుకుపోయారన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక పోవ డంతో పెట్టిన పెట్టుబడి కూడా చేతికి రాక పోవడం తో రైతులకు ఆత్మహత్యలే శరణ్యమన్నారు. ఈ మహాసభలకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ, ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి. రామచంద్రయ్య,ప్రధాన కార్యదర్శి కె.వి.వి. ప్రసా ద్, సీపీఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు లక్ష్మిరెడ్డి,జిల్లా కార్యదర్శి జగన్నా థం, సిపిఐ కార్య వర్గ సభ్యులు భాస్కర్ యాదవ్, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి తిమ్మయ్య, ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి రంగన్న లు హాజరవుతున్నారని తెలిపారు. ఈ మహాసభలకు మండలం నుంచి అధిక సంఖ్యలో నాయకులు, రైతులు, కార్యకర్తలు పాల్గొనాలని వారు పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిక్కన్న, డోలు హనుమంతు, రెక్కల గిడ్డయ్య, రామాంజ నేయులు, రసూల్, పంపాపతి,దస్తగిరి పాల్గొన్నారు.

ఎన్నికల్లో పాలక ప్రభుత్వాలకు గుణపాఠం తప్పదు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు ప్రజలు, రైతుల వ్యతిరేఖ విధానాలు అవలంబిస్తున్నాయని,రాబోయో ఎన్నికల్లో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వానికి తీగిన గుణపాఠం చెప్పాలని ఏఐకెఎస్ జాతీయ కౌన్సిల్ అభిప్రాయ పడిందని ఏఐకెఎస్ నాయకులు తెలియచేశారు. శనివారం కామ్రేడ్ శంకరయ్య ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.క్రిష్ణయ్య, ఏఐకెఎస్ ఉపాధ్యక్షులు టీ.సాగర్, ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి రామకృష్ణలు ప్రసంగించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయకౌన్సిల్‌లో గత పోరాటాలను సమీక్షించి రాబోయో రోజుల్లో దేశంలో వివిధ రాష్ట్రాలలో రైతుల సమస్యలను చర్చించి భవిష్యత్ కార్యచరణ సిద్ధం చేస్తున్నట్లు వారుతెలిపారు.నరేంద్రమోడీ ప్రభుత్వం గత తొమ్మిదిన్నర సంవత్సరాల్లో కార్పొరేట్ అనుకూలంగా వ్యవహరిస్తూ రైతుల వ్యతి రేఖ విధానాలు అవలంబిస్తుందన్నారు. ఢిల్లీలో రైతులు చేసిన పోరాటం చారిత్రాత్మకమైందన్నారు. ఆ ఉద్యమంలో సుమారు 750 మంది రైతులు మృతి చెందినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి ఆందోళన విరమింప చేసి మూడు నల్లచట్టాలను దొడ్డిదారిన అమలు చేయాలని చూస్తుందన్నారు. స్వామినాధన్ కమీషన్ అమలు చేయకుండా 29 మంది సభ్యులతో కమిటీ వేసి కాలయాపన చేయాలని చూస్తుందన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో పాలకులు విఫలం చెందారన్నారు. రైతులు పండించిన పంటకు మద్దతు ధరను చట్టబద్ధత చేయాలన్నారు. వ్యవసాయ రుణాలు మాఫీ చేయాలన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తొమ్మిదిన్నర సంవత్సరాల్లో లక్ష మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని విమర్శించారు. కేరళా తరహాలో రుణవిమోచన చట్టం తీసుకురావాలని కోరారు. కార్పొరేట్‌ల రుణాలు మాఫీ చేస్తున్న పాలకులు రైతుల రుణాలు మాఫీ చేయడం లేదన్నారు. విద్యుత్ సవరణ చట్టం రద్దుచేయాలని, మోటార్లకు మీటర్లు బిగించే పద్ధతికి స్వస్తీ పలకాలన్నారు. దీనిపై రాబోయో రోజుల్లో రైతులతో కలసి పెద్దఎత్తున ఆందోళన చేయడం జరుగుతుందన్నారు. పసల్ భీమా పథకం అమలు చేయాలని కోరారు.2013 భూసేకరణ చట్టం అమలు చేయాలన్నారు. వీటిపై కేంద్రప్రభుత్వం తన వైఖరి మార్చుకోక పోతే 2024 ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్పాలని కౌన్సిల్ నిర్ణయం తీసుకుంద న్నారు. భవిష్యత్‌లో జరిగే పోరాటాల్లో రైతులు, వ్యవసాయ కార్మికులు,మేధావుల భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు.

అంగన్వాడీల భిక్షాటన

విశాలాంధ్ర - కర్నూలు : తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని గత 5రోజుల నుండి ఆందోళన చేస్తుంటే పట్టించుకోవడం లేదని ఇందుకు నిరసనగా అంగన్‌వాడీలు శనివారం కలెక్టరేట్ ఎదుట బిక్షాటన చేసి నిరసన తెలియచేశారు. అంగన్వాడి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని అంగన్వాడీల జిల్లా గౌరవాధ్యక్షు రాలు నిర్మల, జనసేన పార్టీ జిల్లా నాయకులు సురేష్ ,ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మునెప్ప, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం డి అంజిబాబు ఆధ్వర్యంలో దీక్షలు కొనసాగించారు.ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా అధ్యక్షులు రాధాకృష్ణ ఏఐటీయూసీ సగర కార్యదర్శి చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్ర మంలో వారు మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యోగుల సమ్మె 5వ రోజుకు చేరిన సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ధర్నా చౌక్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి బిక్షటన చేయడం జరిగిందన్నారు. అంగన్వాడీ లను జగన్ మోహన్ రెడ్డి ఉద్యోగాలకు అందరూ హాజరు కాకపోతే 10వ తరగతి పాస్ అయినటువంటి వారుఅంగన్వాడి టీచర్లుగా నోటిఫికేషను విడుదల చేస్తామని చెప్పడం చాలా సిగ్గుచేటు 2019 అధికారంలోకి వచ్చే తర్వాత అంగన్వాడి న్యాయమైన సమస్యను పరిష్కారం చేస్తారని తెలంగాణ కన్నా 1000 అదనంగా ఇస్తానని చెప్పి ఇప్పుడు మంత్రివర్గం వేసి ఒక్క న్యాయ పైసా అంగన్వాడీలకు ఇవ్వమని చెప్పడం చాలా దారుణం అన్నారు.ఈ ధర్నాకు మహిళా సమాఖ్య నాయకులు గిడ్డమ్మ, శ్రావణి,టిడిపి మహిళా నాయకులు మాధవిలత,శర్మ రేష్మ పాల్గొని మద్దతు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు బాలదుర్గమ్మ ,చౌడేశ్వరి, ఏఐటీ యూసీ నాయకులు రామాంజనేయులు ,సిఐటియు కార్యదర్శి నరసింహులు, రాజగోపాల్, రామాంజనేయులు, గోపాల్ ,నాగేశ్వరరావు మల్లన్నతదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

కర్నూలు : రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి కార్మికుల సమస్యలు వెంటనే ప్రభుత్వం పరిష్కారించాలని ఏపీ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షకార్యదర్శులు గిడ్డమ్మ, శ్రావణిలు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం దర్నా చౌక్ వద్ద ఆందోళన చేస్తున్న అంగన్వాడీ టీచర్లకు హెల్పర్లకు వారు తమ సంపూర్ణ మద్దతు తెలియచేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నాయకురాలు అమీనాభి ,ఆశ బేగం ,పావని, మరి కొంతమంది మహిళా నాయకురాలు మద్దతు ఇచ్చిన వారిలో ఉన్నారు.

అంగన్వాడి కార్మికుల చేపట్టిన సమ్మెకు ఎస్టీయూ సంపూర్ణ మద్దతు

ఆదోని రూరల్ : ఈనెల 8 నుంచి 11 వరకు అంగన్వాడి అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కార్యకర్తలు మరియు హెల్పర్స్ చేపట్టిన రిలే నిరాహార దీక్షకు ఎస్టీయు ఉపాధ్యాయులు శనివారం డాక్టర్ బి. ఆర్అంబేద్కర్ విగ్రహం అంగన్వాడి కార్మికులకు సంపూర్ణమైన సంఘీభావం తెలియజేశారు. ఎస్టియు జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి సుంకన్న,ఎస్టియు రాష్ట్ర కౌన్సిలర్ మహాదేవప్ప, ఎస్టియు రాష్ట్ర కౌన్సిలర్ వీర చంద్ర యాదవ్, పట్టణ ప్రధాన కార్యదర్శి భీమరాజు,శ్రీనివాసులు, అహ్మద్ పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాల్సిందే

పత్తికొండ : అంగన్వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాల్సిందేనని సిఐటియు మండల కార్యదర్శి గోపాల్ డిమాండ్ చేశారు. శనివారం సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు ఎంపీడీవో కార్యాలయం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల దగ్గర ఉన్న సచివాలయాలకు తాళాలు వేసి నిరసన వ్యక్తం చేశారు. అంగన్వాడి యూనియన్ నాయకు రాళ్లు కాంతమ్మ, పద్మజ, షాజహాన్, శోభ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల భిక్షాటన

ఆస్పరి : అంగన్‌వాడీ వర్కర్ల సమస్యలు పరిష్కారం కోరుతూ ఏఐటియుసి, సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు బిక్షాటన చేస్తూ శనివారం వినూత్న నిరసన చేపట్టారు. ఐసిడిఎస్ కార్యాలయం దగ్గర ఏర్పాటు చేసిన నిరవధిక దీక్ష నుండి గ్రామ సచివాలయం, ఎంపీడీవో, తాసిల్దార్ కార్యాలయ ప్రధాన రోడ్డు, మెయిన్ బజార్ తదితర ప్రధాన రోడ్లలో అన్నం ప్లేట్లు చేత పట్టి బిక్షాటన చేస్తూ వినూత్న నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ నాయకులు ప్రమీల, విజయలక్ష్మి, విమల, సరోజుమ్మ, జ్యోతి విజయకుమారి, మాబుని షా, ఈరమ్మలు సిపిఐ జిల్లా సమితి సభ్యులు నాగేంద్రయ్య, సిపిఎం మండల కార్యదర్శి హనుమంతు, బాలకృష్ణ, ఏఐటీయూసీ మండల కార్యదర్శి కృష్ణమూర్తి, సిఐటియు నాయకులు శేఖర్, రామాంజనేయులు, చిన్న మల్లేష్ అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు పాల్గొన్నారు.

అంగన్వాడి సమ్మెకు టీడీపీ సంఘీభావం

కృష్ణగిరి : సమ్మె చేస్తున్న అంగన్వాడి సిబ్బంది న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని టిడిపి కర్నూల్ పార్లమెంట్ కార్యవర్గ సభ్యులు నబి సాహెబ్, క్రిష్ణగిరి మండల అధ్యక్షులు మర్రి శ్రీరాములు, న్యాయవాది రఫీ సాహెబ్, నాయకులు గురుస్వామి, మోహన్ రెడ్డి శనివారం సంఘీభావం తెలిపారు. అంగన్వాడి కార్యకర్తల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే టిడిపి ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని వారు హెచ్చరించారు.

అంగన్వాడి వర్కర్స్ సమస్యలను పరిష్కరించాలి

చిప్పగిరి : రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి వర్కర్స్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సహాయ కార్యదర్శి, అసెంబ్లీ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు చిప్పగిరి లక్ష్మీనారాయణ అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన ఆలూరులో అంగన్వాడీల గత నాలుగు రోజులుగా న్యాయమైన సమస్యలు పరిష్కరించాలంటూ సమ్మె చేస్తున్న సందర్భంగా అంగన్వాడీల వర్కర్స్ కు మద్దతు ప్రకటించడం జరుగుతుందన్నారు.

కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన

విశాలాంధ్ర - వెల్దుర్తి : అంగన్వాడి వర్కర్లు, హెల్పర్ల సమస్యలను, ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన సమ్మె శనివారం నాటికి ఐదవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఐదవ రోజు మండలంలోని అంగన్వాడివర్కర్లు, హెల్పర్లు కళ్ళకు గంతలు కట్టుకొని తహశీల్దార్ కార్యాలయం ఆవరణంలో నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల అంగన్వాడి కేంద్రాల వర్కర్లు, హెల్పర్లు, నాయకురాలు విజయలక్ష్మి, సుజాత, జయలక్ష్మి, జ్యోతి, రామలక్ష్మి, హెప్సిబా, షబానా, రేణుక, సునీత తదితరులుపాల్గొన్నారు.

మత్స్య కార్మిక సంఘం కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర - కర్నూలు : ఆంధ్రప్రదేశ్ మత్స్య కార్మిక సంఘం కర్నూలు జిల్లా విస్తృత సమావేశం నందవరంలో మత్స్య కార్మిక సంఘం నాయకులు ఏ.విజయ్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో చేతి వృత్తిదారుల సమాఖ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.రామాంజనేయులు కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కారన్న, మత్స్య కార్మిక సంఘం జిల్లా నాయకులు కే.రంగనాథ్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో మత్స్య కార్మికులు ఎదుర్కొంటున్న చర్చించిరి తర తరాలుగా చేపల వేట వృత్తి ని కొనసాగిస్తున్న సాంప్రదాయ మత్స్య కార్మికుల జీవనోపాదిని దెబ్బ తీసే ఆర్థిక విధానాలు అమలు చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని సమావేశం పిలుపు నిచ్చింది. అనంతరం సమావేశం పలు తీర్మానాలను ఆమోదించడం జరిగింది.మత్స్య కార్మికులకు 50 శాతం సబ్సిడీ పైడీజలు, పెట్రోలు అందించాలి. 50 సంవత్సరాలు నిండిన ప్రతి మత్స్య కార్మికునికి ఆరు వేల రూపాయలు పెన్షన్ మంజూరు చేయాలి. మత్స్యకార భరోసాను మైదాన ప్రాంతాల్లోని మత్స్య కార్మికులం దరికీ వర్తింపజేసి అమలు చేయాలి. చేపల వ్యాపారం చేసే మహిళా మత్స్య కార్మికులకు 90 శాతం సబ్సిడీతో ప్రత్యేక రుణాలు ఇవ్వాలి మత్స్య కార్మికులకు ప్రభుత్వమే ఉచితంగా పక్కా గృహాలు నిర్మించాలి. ప్రమాదవశాత్తు మరణించిన మత్స్య కార్మిక కార్మికులందరికీ 20 లక్షల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలి. చెరువులు,కుంటలు, రిజర్వాయర్లు,కాలువల వద్ద మత్స్య కుటుంబాలకి చేపలు పట్టుకునేందుకు రిజర్వు చేయాలి. అనంతరం 17 మందితో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మత్స్యకార్మిక సంఘం కర్నూల్ జిల్లా నూతన గౌరవాధ్యక్షు లుగా



జె.గిడ్డయ్య,అధ్యక్షులుగా ఎ.విజయ్ కుమార్ (ఎమ్మిగనూర్), ఉపాధ్యక్షు లుగా బి.సుంకన్న (పత్తికొండ) బి.భీమరాజు (నందవరం) ప్రధాన కార్యదర్శి గా కే రంగనాథ్ (కర్నూల్) సహాయ కార్యదర్శులుగా బి.శ్రీనివాసులు (ఎమ్మిగనూరు)జె.చిన్న బసన్న(నందవరం) కోశాధికారిగా జె.లక్ష్మన్న లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

పట్టు వీడని అంగన్‌వాడీలు

- సమస్యలు పరిష్కరించాల్సిందేనని డిమాండ్
- ఐదవ రోజు కొనసాగిన సమ్మె

విశాలాంధ్ర-విజయవాడ:
ప్రభుత్వం బెదిరించినా...మంత్రులు, ఎమ్మెల్యేలు అవమానాలు, అవహేళన చేసినా...అంగన్వాడీ కార్యకర్తలు మాత్రం పట్టువిడవకుండా సమ్మె కొనసాగిస్తున్నారు. అంగన్వాడీల రాష్ట్రవ్యాప్తం సమ్మె శనివారానికి ఐదో రోజుకు చేరింది. వేతనాలకు సంబంధించి ముఖ్యమంత్రి జగన్ ఇచ్చిన హామీ అమలు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని ఏడాదిగా అనేక రూపాల్లో ఉద్యమాలు చేసినా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించటంతో గత్యంతరం లేని పరిస్థితిల్లో ఈ నెల 12వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మెకు దిగారు. ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (ఏఐటీయూసీ), ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ), ఏపీ ప్రగతిశీల అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయూ) జేఏసీ అధ్వర్యంలో జరుగుతున్న అంగన్‌వాడీల ఉద్యమానికి వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, కార్మిక సంఘాలు మద్దతు ప్రకటించాయి. అంగన్‌వాడీ సంఘాల నాయకులను ప్రభుత్వం చర్చలకు పిలిచి 'తాను పట్టిన కుందేలుకు మూడు కాళ్లు..'అన్న చందంగా ప్రభుత్వం వ్యవహరించటంతో చర్చలు ఏమాత్రం ముందుకు సాగటం లేదు. నాయకులను రోజూ మంగళగిరి పిలిచి గంటల తరబడి కూర్చోబెడితే ఉద్యమంలో ఉన్న కిందస్థాయి నాయకులకు, అంగన్‌వాడీలకు ఎలాంటి సమాచారం లేకుండా చేయటం...ఉద్యమాన్ని తీవ్రతరం చేసేలా నాయకులకు అవకాశం కల్పించకుండా చూడటం..మహిళలు చేస్తున్న ఉద్యమాన్ని రోజుల తరబడి కొనసాగనిస్తే వెనక్కు తగ్గుతారనే ఆలోచనతో ప్రభుత్వం వ్యవహరిస్తుందని నాయకులు భావిస్తున్నారు. సమ్మె కారణంగా అంగన్‌వాడీ వర్కర్లు అంగన్‌వాడీ కేంద్రాలకు వేసిన తాళాలను ప్రభుత్వం పగులగొట్టి వేరే తాళాలు వేయిస్తుంది. శని, ఆదివారాలు అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రభుత్వం సెలవు ప్రకటించింది. దీంతో ఎలాంటి పురోగతి లేకుండా సమ్మె కొనసాగుతుంది. ఈ సందర్భంగా ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె.లలితమ్మ మాట్లాడుతూ తాము కొత్తగా ప్రభుత్వాన్ని అదనంగా ఏమీ డిమాండ్ చేయటం లేదన్నారు. ఎన్నికల సందర్భంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీని అమలు చేయమని కోరుతున్నామని చెప్పారు. కనీస వేతనం రూ.26 వేలు, రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.5 లక్షలు ఇవ్వాలని, వేతనంలో సగం పింఛన్‌గా ఇవ్వాలని అడుగుతున్నామని తెలిపారు. ప్రభుత్వ నుంచి ఎలాంటి సానుకూల సమాధానం రావటం లేదన్నారు. ప్రభుత్వం దిగి వచ్చి తమ సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని జేఏసీ నాయకులు స్పష్టం చేశారు. ఈ మేరకు మరో ఐదు రోజులకు ఉద్యమ కార్యాచరణను ప్రకటించారు.

అంగన్‌వాడీల ఉద్యమం కార్యాచరణ
17వ తేదీన అన్ని అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో లబ్దిదారులతో సమావేశాలు నిర్వహించటం, 18న ఆర్డీఓ కార్యాలయాల వద్ద ప్రదర్శనలు, 19వ తేదీన వంటా-వార్పు, 20న భిక్షాటన, 21న రిలే దీక్షలు చేయనున్నట్లు జేఏసీ నాయకులు వెల్లడించారు. అప్పటికీ ప్రభుత్వం స్పందించకుంటే అందరితో చర్చించి ఉద్యమాన్ని తీవ్రతరం చేసేందుకు కార్యాచరణ ప్రకటిస్తామని వివరించారు.

నేడు పారిస్‌లో ఐఎఫ్‌జే ప్రదర్శన

పారిస్:
గాజా స్ట్రిప్‌లో భీకర పోరునకు తక్షణమే ముగింపు పలకాలని ది ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఐఎఫ్‌జే) పిలుపునిచ్చింది. ఇందుకోసం ఫ్రాన్స్‌లోని అనుబంధ కార్మిక సంఘాలతో కలిసి ఆదివారం పారిస్‌లోని ప్లేస్ డి లా రిపబ్లిక్‌లో ప్రదర్శనకు నడుం బిగించింది. ఈనెల 17న మధ్యాహ్నం 2 గంటలకు నిరసన ప్రదర్శనకు ఐఎఫ్‌జే పిలుపునిచ్చింది. గాజాలో కాల్పుల విరమణ, జర్నలిస్టుల రక్షణకు డిమాండ్ చేసింది. వెస్ట్‌బ్యాంక్‌తో పాటు లెబనాన్ సరిహద్దులోనూ జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని ఓ ప్రకటన చేసింది. పశ్చిమాసియాలో సమాచార హక్కుకు విఘాతం కలుగుతోందని, ఫ్రాన్స్, యూరప్‌లోనూ పరిస్థితి ఇదేనంటూ ఐఎఫ్‌జే ఆందోళన వ్యక్తంచేసింది.

సానుకూల అజెండాతో ముందుకు...

ఎన్నికల సన్నద్ధతపై గుజరాత్ నేతలతో కాంగ్రెస్ చర్చలు

న్యూఢిల్లీ:
వచ్చే ఏడాది జరగబోయే సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా ఏ విధంగా ముందుకెళ్లాలనే అంశంపై కాంగ్రెస్ పార్టీ వరుస సమావేశాలు నిర్వహిస్తోంది. ఎన్నికలకు వెళ్లే క్రమంలో ఎదురయ్యే సవాళ్లు, పార్టీని ప్రతి రాష్ట్రంలో బలపర్చుకోవడం, బీజేపీ అవినీతి పాలన గురించి ప్రజలకు అవగాహన కల్పించడం వంటి అంశాలపై సమాలోచనలు జరుపుతోంది. ఇదే క్రమంలో శనివారం ఏఐసీసీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన గుజరాత్‌లోని కాంగ్రెస్ నేతలతో అధిష్ఠానం సమావేశమైంది. సార్వత్రిక ఎన్నికలు, సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేసుకోవడం, గుజరాత్ రాష్ట్ర పరిస్థితులపై రెండున్నర గంటలకుపైగా చర్చించింది. కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, సీనియర్లు ముకుల్ వాస్నిక్, పార్టీ గుజరాత్ అధ్యక్షుడు శక్తిసిన్హ గోహిల్ పాల్గొన్నారు. ఎన్నికల సన్నద్ధతపై చర్చలతో పాటు పార్టీని బలపర్చుకుంటూ సానుకూల అజెండాతో ముందుకు వెళదామని సమావేశంలో ఖర్గే అన్నారు. గుజరాత్‌లో కాంగ్రెస్‌కు ఎదురయ్యే సవాళ్లు, వాటి పరిష్కారాలు, బీజేపీ పాలనలో ప్రజల పరిస్థితి, సమస్యలు, 2024 సార్వత్రిక ఎన్నికలకు సన్నద్ధతపై సమగ్రంగా చర్చించారు. నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, ఆర్థిక అసమానతలు, దళితులు, గిరిజనులపై దురాగతాలు, మోసాలు, అవినీతి వంటి అంశాలపై చర్చించినట్లు ఎక్స్ మాధ్యమంగా ఖర్గే తెలిపారు. సమావేశం అనంతరం గోహిల్ విలేకరులతో మాట్లాడుతూ ఈ సమావేశాన్ని నిర్వహించినందుకుగాను పార్టీ అధిష్ఠానానికి కృతజ్ఞతలు తెలిపారు. గుజరాత్‌లో బీజేపీ అవినీతి రాజ్యం సాగుతోందని, పేదలను దోచుకుంటోందని చెప్పారు. అవినీతియే ప్రధాన అజెండాగా ముందుకెళతామని గోహిల్ అన్నారు. ఈ సమావేశం నిర్మాణాత్మకంగా జరిగిందని వాస్నిక్ తెలిపారు. సమావేశం రెండున్నర గంటలు సాగిందని చెప్పారు.

పుస్తక పఠనం ప్రాముఖ్యతపై విస్తృత ప్రచారం జరగాలి

ప్రముఖ డాక్టర్ కూటికుప్పల

విశాలాంధ్ర-విశాఖ:
ప్రస్తుత కంప్యూటర్ యుగంలో పుస్తక పఠనంపై నిర్లక్ష్యం ఉందని, ఇది పోవాలంటే పుస్తక పఠనం ప్రాధాన్యతను నేటితరానికి తెలియజెప్పాలని ప్రముఖ డాక్టర్ కూటికుప్పల సూర్యారావు అన్నారు. అరసం విశాఖ జిల్లా సమితి అధ్వర్యంలో విశాలాంధ్ర విశాఖ 22వ పుస్తక మహోత్సవ ప్రాంగణంలో శనివారం జరిగిన కవి సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. కవులంతా సామాజిక స్పృహతో మెలిగి వాస్తవ పరిస్థితులను ప్రజానీకానికి తెలియజేసేందుకు ముందుకు రావాలన్నారు. పలస్తీనాపై దాడులను కవితగా చెప్పాలని కోరారు. కవులు ఎస్ హనుమంతరావు, శేఖరమంత్రి, ఆదిరెడ్డి మావుళు, పి శ్యాంసుందర్, రత్నరాజు, ఫ్రాన్సిస్, దేవ్వుల పద్మజ, బి పావని, డి విశాలాక్షి తదితరులు పలస్తీనా పై ఇజ్రాయిల్ దమనకాండను ఖండిస్తూ కవితలు చదివారు. అనంతరం కవులందరినీ కూటికుప్పల ఘనంగా సన్మానించారు. సభకు అరసం జిల్లా కార్యదర్శి ఉప్పల అప్పలరాజు అధ్యక్షత వహించగా బండి సత్యనారాయణ సారధ్యం వహించారు.

వైద్య రంగంలో కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రవీంద్రనాథ్

విశాలాంధ్ర బ్యూరో-అమరావతి:
ఆంధ్ర ప్రదేశ్ వైద్య విధాన పరిషత్‌లో పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఆర్.రవీంద్రనాథ్ డిమాండ్ చేశారు. ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వి.బాలయ్య అధ్యక్షతన రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రవీంద్రనాథ్ మాట్లాడుతూ వైద్య విభాగంలో ఒకే సెలక్షన్ కమిటీ ద్వారా నియామకం పొందిన ఉద్యోగులు ఏపీవీవీపీ విభాగంలో 20 సంవత్సరాలుగా పని చేస్తున్నారని, అయినా వారిని ఇప్పటివరకు రెగ్యులర్ చేయకపోవడం దారుణమన్నారు. ఒకే సెలక్షన్ కమిటీ ద్వారా నియామకం పొందిన వారిని రెగ్యులర్ చేయడం, అదే సెలక్షన్ కమిటీ ద్వారా పని చేసే ఉద్యోగులను రెగ్యులర్ చేయకపోవడం శోచనీయమన్నారు. వైద్య విభాగంలో పని చేసే కాంట్రాక్టు ఉద్యోగులందరినీ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రెగ్యులరైజ్ చేయాలని, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను, స్కీం వర్కర్లుగా పని చేసే ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. రెగ్యులర్ ఉద్యోగులకు పీఆర్సీ కాల పరిమితి పూర్తయినందువల్ల ఇంటీరియర్ రిలీఫ్ 27 శాతం చెల్లించాలని కోరారు. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.గిరిబాబు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న సరెండర్ లీవ్స్, జీపీఎఫ్, ఏపీజీఎల్ఐ లోన్ ఎన్‌క్యాష్‌మెంట్, వైద్య రంగంలో ఖాళీగా ఉన్న పదోన్నతి పోస్టులను భర్తీ చేయాలని, ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్ వన్ పోస్టులు, చీఫ్ రేడియో గ్రాఫర్ పోస్టులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడుఎం.బాలరాజు నాయుడు, రాష్ట్ర కోశాధికారి సాయి సత్యనారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.అప్పారావు, స్వామి బాబు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.అప్పారావు, బి.సరోజ తదితరులు పాల్గొన్నారు.

నా కొడుకు అమాయకుడు

పార్లమెంట్ దాడి సూత్రధారి తండ్రి

న్యూఢిల్లీ:
తన కుమారుడు అమాయకుడని పార్లమెంట్‌లో భద్రతా ఉల్లంఘనకు పాల్పడిన కేసులో ప్రధాన నిందితుడిగా భావిస్తున్న లలిత్ ఝా తండ్రి దేవానంద్ అన్నారు. ఈ వ్యవహారంలో అతని ప్రమేయం ఏమీ లేదని, అవసరమైతే తాము కోర్టును ఆశ్రయిస్తామని చెప్పారు. ఈ ఘటన గురించి తమకు గురువారమే తెలిసిందన్నారు. తన కొడుకు బ్యాచిలర్ డిగ్రీ పూర్తి చేసి కళాశాలలో ప్రశంసలు అందుకున్నాడని, అతడొక బాధ్యతాయుతమైన పౌరుడని చెప్పుకొచ్చారు. లలిత్ ఎప్పుడూ తమ శ్రేయస్సు గురించే ఆందోళన చెందేవాడని చెప్పారు. తన కొడుకుపై వస్తున్న ఆరోపణలను దేవానంద్ ఖండించారు. తన కుమారుడు నేరస్థుడు కాదని, ఎలాంటివాడో గ్రామస్థులను అడిగి తెలుసుకోచ్చని తెలిపారు. అతడు ట్యూషన్లు చెప్తూ జీవనం సాగిస్తున్నాడన్నారు. తమని బీహార్‌లోని దర్భంగా పంపించి, డిసెంబర్ 10వ తేదీన వ్యక్తిగత పని మీద ఢిల్లీకి వెళ్తున్నట్టు లలిత్ చెప్పాడన్నారు. చివరగా అతనితో తాము మాట్లాడింది అదేనని, తమ కుమారుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారన్న సమాచారం ఇతరుల ద్వారా తెలిసిందని వెల్లడించారు. లలిత్ ఝా తల్లి సైతం తమ కుమారుడిపై వస్తున్న ఆరోపణలను తోసిపుచ్చారు. తన కుమారుడిని చాలా మంచి అబ్బాయిగా అభివర్ణించిన ఆమె... పార్లమెంట్ భద్రతా ఉల్లంఘన సంఘటన గురించి తమకు ఎలాంటి సమాచారం లేదన్నారు. మరోవైపు... కోల్‌కతాలో లలిత్ ఝా నిర్వహిస్తున్న కోచింగ్ సెంటర్ కూడా అతడు మంచివాడేనని తెలిపింది. ఈ ఘటనలో లలిత్ ఎలా చిక్కుకున్నాడో తమకు తెలియదని, అతడు సమస్యలకు దూరంగా ఉంటాడని లలిత్ సోదరుడు శంభు ఝా చెప్పుకొచ్చాడు.

అమరావతిని నాశనం చేసిన జగన్

నక్కా ఆనంద్ బాబు

విశాలాంధ్ర బ్యూరో-అమరావతి:
కుట్ర రాజకీయాలతో అమరావతి రాజధానిని సీఎం జగన్ నాశనం చేశారని టీడీపీ బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు విమర్శించారు. రాష్ట్ర రాజధాని ఏది అనే ప్రశ్నకు సమాధానం లేకుండా చేసినందుకు జగన్ సిగ్గుపడాలన్నారు. మంగళగిరి టీడీపీ జాతీయ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. నాలుగున్నరేళ్లుగా జగన్ దుర్మార్గాలు, కుతంత్రాలను ఎదిరించి పోరాడుతున్న రాజధాని ప్రాంత రైతులు, ప్రజాసంఘాలు, మహిళలకు ఉద్యమాభివందనలు తెలిపారు. రాజధాని రైతులకు కౌలు చెల్లించలేని జగన్, మూడు రాజధానులు ఎలా కడతాడని ప్రశ్నించారు. తుపాను వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వలేని సీఎం, పేదలకు ఇళ్లు కట్టిస్తారని మండిపడ్డారు. రైతులను జగన్ తన కక్ష సాధింపులతో వేధించారని, 1700కు పైగా కేసులు పెట్టారని దుయ్యబట్టారు. దళిత రైతులపై అట్రాసిటీ కేసులు పెట్టి సంకెళ్లతో రోడ్లపై తిప్పారని, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అమరావతిని రాజధానిగా అంగీకరించి, అధికారంలోకి వచ్చాక మూడు రాజధానుల నాటకం ఆడారన్నారు. చంద్రబాబు హయాంలో నిర్మించిన భవనాల్లో ఉంటూ రైతులిచ్చిన భూముల్లో తిరుగుతూ, సిగ్గు లేకుండా రాజధాని ప్రాంతంలోని నిర్మాణ సామగ్రిని అమ్ముకునే దుస్థితికి జగన్ ప్రభుత్వం వచ్చిందన్నారు. ఈ దిక్కుమాలిన ప్రభుత్వం ఎప్పుడు పోతుందా?, తమకు ఎప్పుడు మంచి రోజులు వస్తాయా అని ప్రజలు ఎదురు చూస్తున్నారని చెప్పారు.

టెకీలు జర జాగ్రత్త!

బెంగళూరు:
టెకీల దూకుడుకు అడ్డుకట్ట వేసేందుకే బెంగళూరు పోలీసులు వినూత్న నిర్ణయం తీసుకున్నారు. ట్రాఫిక్ రూల్స్‌ను ఉల్లంఘిస్తే సమాచారం నేరుగా కంపెనీకి చేరుతుందని హెచ్చరించారు. సిగ్నల్ జంప్ చేయడం, స్పీడ్ లిమిట్‌ను దాటేసి దూసుకెళితే ఇకపై సహించేది లేదన్నారు. విషయాన్ని నేరుగా ఉద్యోగి పనిచేసే కంపెనీకే తెలియజేస్తామని స్పష్టంచేశారు. రహదారి భద్రతపై అవగాహన కల్పించడంలో భాగంగా ఐటీ కారిడార్, ఔటర్ రింగ్ రోడ్డు, వైట్ ఫీల్డ్‌లో పైలట్ ప్రాజెక్ట్‌గా బెంగళూరు ఈస్ట్ డివిజన్ ట్రాఫిక్ పోలీసులు దీనిని చేపట్టనున్నారు. ఈ ప్రాజెక్ట్ సత్ఫలితాలను ఇస్తే బెంగళూరులోని మిగిలిన ప్రాంతాలకూ విస్తరిస్తామని బెంగళూరు ట్రాఫిక్ పోలీసులు చెబుతున్నారు. ఈస్ట్ బెంగళూరులో ఉండే టెకీలు త్వరగా గమ్యస్థానాలకు చేరుకోవడం కోసం ట్రాఫిక్ సిగ్నల్స్‌ను జంప్ చేస్తున్నారని బెంగళూరు ఈస్ట్ డివిజన్ డిప్యూటీ కమిషనర్ కుల్దీప్ కుమార్ జైన్ తెలిపారు. ఇకపై నిబంధనలు ఉల్లంఘించి పట్టుబడితే ఐడీకార్డు ఆధారంగా సమాచారాన్ని ఆ కంపెనీకి ఈమెయిల్, వాట్సప్ ద్వారా పంపుతామన్నారు. కంపెనీలు సైతం రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.



కేరళలో కరోనా కొత్త వేరియంట్ కలకలం

తిరువనంతపురం:
కేరళలో కరోనా కొత్త వేరియంట్ కలకలం రేపుతున్నది. జేఎన్.1 వేరియంట్ కేసులు పెరుగుతున్నాయి. దేశంలో మొత్తం రోజువారీ కేసుల్లో కేరళలోనే అత్యధికంగా నమోదవుతున్నాయి. నవంబర్ నెల మొత్తం 470 కేసులు కేరళలో నమోదు కాగా డిసెంబర్ నెల తొలి పది రోజుల్లోనే 825 మంది కరోనా బారినపడ్డారు. రాష్ట్రంలో యాక్టివ్ కేసుల సంఖ్య 1104కు పెరిగింది. కొత్త వేరియంట్ కేసులు పెరగడం దేశంలో కొత్త కరోనా కేసుల సంఖ్య పెరగడానికి కారణం అవుతున్నది. గడిచిన 24 గంటల్లో దేశంలో 312 కరోనా కేసులు నమోదయ్యాయి. ఈ ఏడాది మే 31 తర్వాత దేశంలో ఇంత భారీ సంఖ్యలో కేసులు నమోదవడం ఇదే తొలిసారి. 24 గంటల్లో 17,605 మందికి పరీక్షలు నిర్వహించగా 312 మందికి పాజిటివ్‌గా తేలింది. మొత్తం యాక్టివ్ కేసుల సంఖ్య 1296కు చేరింది. ఇప్పటివరకు నమోదైన కేసుల సంఖ్య నాలుగున్నర కోట్లు దాటింది. అందులో 98శాతం మంది కోలుకున్నారు. 5,33,310 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇప్పటివరకు 220.67 కోట్ల కరోనా టీకాల పంపిణీ జరిగింది.

రాహుల్ గాంధీకి ప్రజాప్రతినిధుల కోర్టు సమన్లు

న్యూఢిల్లీ:
కాంగ్రెస్ ఎంపీ, ఆ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీకి మరోసారి న్యాయస్థానం సమన్లు జారీ అయ్యాయి. ఉత్తర ప్రదేశ్ ప్రజా ప్రతినిధుల కోర్టు ఆయనకు శనివారం సమన్లు జారీ చేసింది. జనవరి 6న తమ ఎదుట హాజరు కావాలని సమన్లలో రాహుల్‌ను కోరింది. బీజేపీ అగ్ర నేత, కేంద్ర హోం మంత్రి అమిత్ షాపై చేసిన వ్యాఖ్యలకుగాను రాహుల్ గాంధీపై కేసు నమోదయింది. షాపై రాహుల్ అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారంటూ నాలుగేళ్ల కిందట (2018, ఆగస్టు 4న) బీజేపీ నేత విజయ్ మిశ్రా కేసు వేశారు. సుల్తాన్‌పూర్‌లోని ప్రజాప్రతినిధుల కోర్టులో ఈ కేసు విచారణ కొనసాగుతూ వచ్చింది. చివరకు నవంబరు 18న వాదనలు పూర్తి కాగా, జడ్జి యోగేష్ యాదవ్ తీర్పును రిజర్వు చేశారు. తర్వాత విచారణ నవంబరు 27న జరగ్గా.. రాహుల్ గాంధీని డిసెంబరు 16న తమ ఎదుట హాజరుకావాలని న్యాయస్థానం ఆదేశించింది. అయితే ఈ కేసులో విచారణ కోసం కోర్టుకు రాహుల్ గాంధీ రాలేదు. దీంతో జనవరి 6న కచ్చితంగా కోర్టుకు రావాల్సిందేనని సమన్లు జారీ అయ్యాయని విజయ్ మిశ్రా తరపు న్యాయవాది సంతోష్ పాండే వెల్లడించారు.

'ప్రైవేట్'తో ఇస్రోకు వేల కోట్లు: జితేంద్రసింగ్

న్యూఢిల్లీ:
భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) అంతరిక్ష రంగంలో బలమైన శక్తిగా ఎదుగుతోంది. వివిధ రకాల వాహక నౌకలను రూపొందించి అద్భుతాలు సృష్టిస్తోంది. ఉపగ్రహ సేవలు, వాణిజ్యపరంగా ఉపగ్రహాలను కక్ష్యలోకి ప్రవేశపెట్టడంలో రికార్డులు నెలకొల్పుతోంది. అంతరిక్ష వాణిజ్యంలో ఇతర దేశాలు, ప్రైవేటు సంస్థలతో పోటీపడుతూ వరుస విజయాలు నమోదు చేస్తోంది. గడచిన 4-5 ఏళ్లకాలంలో భారత అంతరిక్ష పరిశోధన రంగంలో అద్భుత మార్పులు చోటుచేసుకున్నాయి. ఇస్రో ఎలా డబ్బు సంపాదిస్తుందో కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖమంత్రి జితేంద్ర సింగ్ వెల్లడించారు. భారత శాస్త్రవేత్తలు ప్రతిభ, సామర్థ్యం, ఫ్యాషన్‌తో పనిచేస్తున్నారని జితేంద్రసింగ్ అన్నారు. గతంలో వారికి సరైన ప్రోత్సాహం లేకపోవడం వల్ల పురోగతి కుంటుపడిందన్నారు. మోదీ రాకతో ప్రైవేట్ మార్గాల నుంచి పెట్టుబడులు పెరుగుతున్నాయని చెప్పారు. అమెరికా, రష్యా వంటి ఇతర దేశాలకు ఉపగ్రహాలను ప్రయోగించడం ద్వారా వచ్చే ఆదాయం గురించి మాట్లాడారు. నాసాకు సగం వనరులు ప్రైవేట్ పెట్టుబడుల నుంచి వస్తున్నాయని తెలిపారు.

సహకరించండి... ఎంపీలకు స్పీకర్ లేఖ

న్యూఢిల్లీ:
లోక్‌సభలో భద్రతా వైఫల్యంపై పార్లమెంట్ దద్దరిల్లుతోంది. సభా కార్యక్రమాలకు అంతరాయం కలుగుతోంది. ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్‌షా సమాధానం కోసం విపక్షాలు పట్టుబట్టాయి. దీంతో ఎంపీలకు స్పీకర్ ఓం బిర్లా ఓ లేఖ రాశారు. ఉభయ సభల కార్యకలాపాలకు అంతరాయం కలగడంపై ఆందోళన వ్యక్తం చేశారు. సభ సజావుగా సాగేందుకు సహకరించాలని కోరారు. పార్లమెంటు భద్రత కోసం తానే స్వయంగా ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేశానన్నారు. మొత్తం పార్లమెంటు సముదాయానికి సంబంధించిన అంశాలను కమిటీ సమీక్షిస్తుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా కమిటీ పటిష్ట చర్యలు, ప్రణాళికలు సిద్ధం చేస్తుందని భరోసా ఇచ్చారు. పార్లమెంట్‌పై ఉగ్రదాడికి 22 ఏళ్లు అయిన రోజే మళ్లీ భద్రతా వైఫల్యం చోటు చేసుకుంది. దీనికి నిరసనగా ఆందోళనకు దిగిన ఎంపీలను సస్పెండ్ చేయడంతో విపక్షాల గొంతును నొక్కుతూ ప్రభుత్వం పారిపోతుందని ప్రతిపక్షాలు ఆరోపించాయి.

నా హామీ అక్కడే మొదలు...

వికసిత్ భారత్ యాత్రలో మోదీ

న్యూఢిల్లీ:
అభివృద్ధి చెందిన దేశాల సరసన భారత్‌ను నిలపాలన్న సంకల్పంతో 'మోదీ హామీ వాహనం' ప్రతి మూలకు చేరుతుందని ప్రధాని మోదీ అన్నారు. తన సంకల్పంలో చిన్న నగరాల అభివృద్ధే కీలకమన్నారు. ప్రతి ఒక్కరి ఆశ ఎక్కడ ముగుస్తుందో అక్కడి నుంచే తన హామీ ప్రారంభమవుతుందని ప్రధాని అన్నారు. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలన్నదే ధ్యేయంగా చెప్పారు. 'వికసిత్ భారత్ సంకల్ప యాత్ర'లో భాగంగా కేంద్ర పథకాల లబ్ధిదారులనుద్దేశించి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధాని మాట్లాడారు. సంక్షేమ కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ యాత్రను ప్రారంభించినట్లు చెప్పారు. రైతులు, పేదలు, చిరు వ్యాపారులు ఇలా సమాజంలోని ప్రతి ఒక్కరికీ వివిధ పథకాల రూపంలో కేంద్రం సాయం చేస్తోందన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన చాలా ఏళ్ల వరకు అభివృద్ధి ఫలాలు కేవలం పెద్ద నగరాలకు పరిమితమం కాగా తమ పాలనలో చిన్న పట్టణాల అభివృద్ధి, తద్వారా దేశ సర్వతోముఖాభివృద్ధికి పునాదులు పడినట్లు మోదీ గొప్పలుపోయారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వివిధ పథకాల లబ్ధిదారులతో ప్రధాని మోదీ సంభాషించారు.

కమల్‌నాథ్‌ను తప్పించిన కాంగ్రెస్

భోపాల్:
మధ్య ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్ష పదవి నుంచి సీనియర్ నేత, ఆ రాష్ట్ర మాజీ సీఎం కమల్‌నాథ్ (77) ను ఆ పార్టీ అధిష్టానం తప్పించింది. కొత్త అధ్యక్షుడిగా జీతూ పట్వారీ (50) పేరును ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే శనివారం సాయంత్రం ప్రకటించారు. జీతూ నియామకం తక్షణం అమలులోకి వస్తుందని, కమల్‌నాథ్ ఇంతకాలం అందించిన సేవలు ప్రశంసనీయమని ఆయన తెలిపారు ఇటీవల మధ్య ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమి పాలైన సంగతి తెలిసిందే. ఆ ఓటమికి నైతిక బాధ్యత వహిస్తూ కమల్‌నాథ్ రాజీనామా చేస్తారని ఊహాగానాలు వినిపించాయి. కానీ అది జరగలేదు. ఇప్పుడు ఆయనను తప్పించి ఆ బాధ్యతలను మాజీ మంత్రి అయిన జీతూ పట్వారీకి అప్పగించారు. జీతూ పట్వారీ తాజా ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. గతంలో రెండుసార్లు ఎమ్మెల్యేగా నెగ్గారు. మధ్య ప్రదేశ్ కాంగ్రెస్‌లో కొత్త రక్తం ఎక్కించే క్రమంలోనే ఓడిపోయినా... జీతూనే పార్టీ అధ్యక్షుడిగా అధిష్టానం ఎన్నుకుంది.

PRINTED & PUBLISHED BY EDUPUGANTI NAGESHWARA RAO, On Behalf of VISALAANDHARA VIGANANA SAMITI, PRINTED AT AMODA PUBLICATIONS PVT. LTD, AMODA PRESS, Andhra Jyothi Buildings, S.No: 1/1 & 1/2, Near Indus High School,Gooty Road, Pandipadu Grama Panchayati, KURNOOL, ANDHRA PRADESH, PUBLISHED AT VISALAANDHRA VIGNANA SAMITI, C.R.BHAVAN, SAPTAGIRINAGAR, KURNOOL, ANDHRA PRADESH. EDITOR : R.V. RAMARAO. RNI NO:APTEL/2013/54446. Postal: Regd. No.VJA: VJ/042/2021-23, Phones : 08518-255522,255555, Fax No. 277721, E-Mail : visknl@ yahoo.com

గపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం

విశాలాంధ్ర -బనగానపల్లె : నియోజకవర్గ కేంద్రమైన బనగానపల్లెలోని సచివాలయం-4 పరిధిలోని పింజరి పేట, ఎస్సీ కాలనీ గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం శనివారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కాటసాని గడవగడపకు వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకొని కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎల్లమ్మ, కిషోర్, నీలి శ్రీనివాసులు, దీవినమ్మ, ఎంపీడీవో శివరామయ్య, మండల శాఖ

అధికారులు,సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తాం...!

విశాలాంధ్ర- నంద్యాల రూరల్ : రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను సూర్యచంద్రులు ఉన్నంతవరకు కొనసాగిస్తామని అలాగే ప్రజాస్వామ్య భారతదేశంలో ప్రతి మనిషికి సమాన హక్కు కల్పించిన ఘనత అంబేద్కర్ కి చెల్లిందని ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టరీ ప్రసాద్, నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే ఐజయ్య , మాల మహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్య లు వెల్లడించారు. నంద్యాల మండలంలోని పెద్దకొట్టాల గ్రామంలో ఏర్పాటు చేసిన బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని శనివారం ఘనంగా ఆవిష్కరించారు. అనంతరంజరిగిన బహిరంగ సభలో వారు మాట్లాడుతూ భారతదేశంలో ప్రతి పౌరునికి సమాన హక్కు కల్పించి అన్ని మతాల, కులాల వర్గాలకు మేలు చేయాలన్న ఆలోచనతో రాజ్యాంగాన్ని రచించడం జరిగిందన్నారు.ప్రధానంగా బడుగు బలహీనవర్గాల వారు చదువుకున్నప్పుడే అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతోనే అంబేద్కర్ పాటుపడడం జరిగిందన్నారు. ముఖ్యంగా ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించి,దళితులను చీకటి నుండి వెలుగులోకి రప్పించి ప్రజాస్వామ్యాన్ని క్రమ పద్ధతిలో నడిపించేందుకు ఆయన చేసిన కృషి మరువలేమన్నారు. అందువల్ల ప్రతి పౌరుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టడానికి కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ముందుగా గ్రామస్తులు వైసిపి నాయకులు పెద్ద ఎత్తున పార్టీలకతీతంగా మేళ తాళాలతో, డప్పు శబ్దాలతో పూలమాలతో స్వాగతం పలికారు. నంద్యాల ఎమ్మార్వో శ్రీనివాసులు, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి బెల్లం రాజకుమార్,ఎస్సీ ఎస్టీ గౌరవ అధ్యక్షులు మేకల లింగస్వామి, ఏపీ దళిత సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కుమ్మపాలెం శ్రీనివాస్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అనాథ పిల్లల మధ్య సెమీ క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-ఆళ్లగడ్డ : పట్టణంలోని స్ఫూర్తి మదర్ హెరామ్ అనాథాశ్రమంలోని విద్యా ర్థులతో శిరివెళ్ల మండలం ఎర్రగుంట్ల విమల పాఠశాల సిస్టర్స్ ఉపాధ్యాయులు సెమీ క్రిస్మస్ వేడుకలను జరుపుకున్నారు.ఈ సందర్భంగా అనాథ పిల్లల మధ్య కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా అనాథ పిల్లలకు దుస్తులు అందజేయడంతో పాటు ఆశ్రమానికి బియ్యం అందజేశారు. ఈసందర్భంగా సిస్టర్స్ మాట్లాడుతూ ఆళ్లగడ్డలో నూతనంగా నిర్మిస్తున్న స్ఫూర్తి అనాథ ఆశ్రమ నూతన భవన నిర్మాణానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి మదర్ హెరాం నిర్వాహకులు నాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

మోడల్ స్కూల్‌కు ఎంపీపీ ఆర్థిక సాయం

విశాలాంధ్ర-వెలుగోడు : వెలుగోడు మోడల్ స్కూల్లో కోతుల బెడదతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యను ఎంపీపీ రమేష్ దృష్టికి తీసుకొని వెళ్లగా తన వంతు సహాయంగా రూ.10వేలు తనసొంత నిధులతో ఆర్థిక సాయం చేశారు. ప్రిన్సిపాల్ నళినికి శనివారం నగదును అందించారు. ఎంపీపీ ఉదారత పట్ల పాఠశాల ఉపాధ్యాయులు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మోత్కూరు యువ నాయకులు ఎం.సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

వాలీబాల్ టోర్నమెంట్‌కు ప్రజ్ఞ విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర-ఆళ్లగడ్డ : రాయలసీమ యూనివర్సిటీ 114 డిగ్రీ కళాశాలల నందు జరిగిన వాలీ బాల్ టోర్నమెంట్‌లో ప్రజ్ఞ డిగ్రీ కళాశాల విద్యార్థి అబూబకర్ సిద్దిక్ సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ వాలీబాల్ టోర్నమెంటుకు తమ కళాశాల విద్యార్థి ఎంపిక అయ్యారని ప్రజ్ఞ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శివరామిరెడ్డి తెలిపారు. స్థానిక కళాశాలలో శనివారం విద్యార్థి అబూబకర్ సిద్దిక్ ను కాలేజ్ చైర్ పర్సన్ హేమలత రెడ్డి 4,500 నగదు ఇచ్చి అభినందించారు. కర్ణాటక రాష్ట్రం హుబ్లీ నందు ఈనెల 22 నుండి 25వ తేదీ జరుగు పోటీలలో విద్యార్థి పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో పిడి నాగేంద్ర, అధ్యాపకులు పాల్గొన్నారు.



ధర్నాను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - బనగానపల్లె : సోమవారం ఓబీసీ అధ్యక్షులు శివ బాల కృష్ణ ఆధ్వర్యంలో నూనెపల్లి ఉపరితల వంతెన (ఓవర్ బ్రిడ్జ్) దగ్గర జరుగు ధర్నా విజయవంతం చేయవలసిందిగా బిజెపి బనగానపల్లె నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ బివి సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు.బిజెపి కార్యాలయంలో బి వి సుబ్బారెడ్డి మాట్లాడుతూ నియోజవర్గంలోని ఐదు మండలాలకు సంబంధించిన ప్రధాన కార్యదర్శులు, మండల అధ్యక్షులు,బిజెపి నాయకులు,కార్యకర్తలు, జిల్లాఓబీసీ నాయకులు, కార్యకర్తలు, ధర్నాకు మద్దతు తెలిపి పాల్గొనవలసిందిగా పిలుపునిచ్చారు.

24న మాదసి మాదరి కురువ మహా సింహ ఘర్జన

విశాలాంధ్ర- హొళగుంద : మండల కేంద్రంలోని శ్రీ భీరాలింగేశ్వర స్వామి ఆలయ క్షేత్రంలో డిప్యూటీ మాజీ మేయర్ శశికళ కృష్ణమోహన్ శనివారం మాదాసి మాదారి కురవ కులస్తులను కలిశారు. హొళగుంద కనకశ్రీ యూత్ నాయకులు మరియు సంగొల్లి రాయన్న అభిమానులు శశికళ మరియు కృష్ణమోహన్ నుశాలువా గజమాలతో ఘనంగా సన్మానించారు. శశికళ కృష్ణమోహన్ ఆధ్వర్యంలో జరిగే ఈనెల 24వ తారీఖున అలురు డిగ్రీ కళాశాలలో జరిగే చలో ఆలురు మహ సింహ గర్జనకు శశికళ కృష్ణమోహన్ మాదాసి కురువ, మాదారి కురువ కుల బంధువులకు, కనక శ్రీ యూత్ నాయకులు, పెద్దలకు, సంగొల్లి రాయాన్న అభిమానులకు, కరపత్రాలు అందజేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మరియు తాలూకా నాయకులు , మాదాసి కురువ మదారి కురువ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

ఆలయాభివృద్ధి పనుల భూమి పూజ

విశాలాంధ్ర - దేవనకొండ : మండలం పరిధిలోనీ కప్పట్రాళ్ల గ్రామంలో సమిపాపంలోని రిజర్వు ఫారెస్ట్ కౌలుట్ల చెన్నకేశవ స్వామి దేవాలయ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయ రాం ఆదేశాల మేరకు మంత్రి సోదరులు మాల మల్లేశ్వర స్వామి దేవరగట్టు ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు ఆలూరు తాలూకా ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి 1.20 లక్షల రూపాయలతో కౌలుట్ల చెన్నకేశవ స్వామి దేవాలయ అభివృద్ధి పనులకొరకు భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మల్లికార్జున, జెడ్పిటిసి కిట్టులు పాల్గొన్నారు.

అసంపూర్తి పనులను పూర్తి చేయాలి

విశాలాంధ్ర-పత్తికొండ: హెసూర్ నుండి మొలగవల్లి వరకు వేసే రహదారి పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి సూచించారు. శనివారం ఎమ్మెల్యే శ్రీదేవి అధికారులు, కాంట్రాక్టర్ తో కలిసి రహదారి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీరంగడు, గ్రామ నాయకులు బనగాని శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

భారత స్కౌట్స్ - గైడ్స్ నూతన కమిటీ ఎంపిక

విశాలాంధ్ర - నంద్యాల : భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ సంస్థ వివిధ సేవా కార్యక్రమాల్లో పాల్గొని క్రమశిక్షణకే పెట్టింది పేరుగా మసలుకుంటుందని జిల్లా రెవెన్యూ అధికారి బి. పుల్లయ్య అన్నారు. శనివారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ - 2023 నూతన కమిటీని డిఆర్ఓ, డీఈవో ఆధ్వర్యంలో ఎంపిక చేశారు. ఈ సందర్భంగా డిఆర్వో పుల్లయ్య మాట్లాడుతూ భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ సంస్థకు ఎన్నికలు ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి జరుగుతాయని, ప్రతి పాఠశాల సభ్యత్వం కొరకు

300 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ లో చేరిన విద్యార్థినులు మంచి క్రమశిక్షణతో పాటు ఉన్నత స్థాయి విద్య అభ్యసించే అవకాశం ఉందని, దీంతోపాటు చదువు, సంస్కారం అలవడుతుందని, ఎక్కడైతే క్రమశిక్షణ ఉంటుందో అక్కడ మంచి వ్యక్తిత్వం గల లక్షణాలు కలిగిన విద్యార్థులుగా తీర్చబడతారన్నారు. ఇందుకు సంబంధించి జిల్లా సెక్రెటరీ తూర్పు లింగారెడ్డి తన ఆదాయంలో పది శాతం ఈ సంస్థకు కాంట్రిబ్యూషన్ గా ఇస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ సుధాకర్ రెడ్డి, డిప్యూటీ డీఈవో బేగ్, జిల్లా స్కౌట్స్ అండ్ గైడ్స్ స్టేట్ ఆర్గనైజింగ్ కమిషనర్ లియో ఆంటోనీ, చిన్నయ్య, స్కౌట్ మాస్టర్స్ గైడ్ కెప్టెన్స్ స్కౌట్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

శోభా నాగిరెడ్డి సేవలు చిరస్మరణీయం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే శోభా నాగిరెడ్డి సేవలు చిరస్మరణీయమని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ అన్నారు. శనివారం శోభా నాగిరెడ్డి జయంతిని పరిష్కరించుకొని శోభా ఘాట్‌లో తన సోదరుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డితో కలిసి భూమా అఖిలప్రియ శోభా నాగిరెడ్డి సమాధి వద్ద నివాళులర్పించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉభయ తెలుగు రాష్ట్రాలలో శోభ నాగిరెడ్డి గురించి తెలియని వారుండరని ఆమె పుట్టినరోజును నియోజకవర్గంలో అన్నిచోట్ల జరుపుతున్నారన్నారు. కార్యకర్తలకు, నాయకులకు ఎలాంటి ఇబ్బందులు వచ్చిన భూమా దంపతులు అండగా ఉండేవారని ఎంతో బలమైన క్యాడర్ ను వారు మాకు ఇచ్చి పోయారన్నారు. నియోజకవర్గంలో భూమా కార్యకర్తలకు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని వారికి ఏ సమస్య వచ్చినా తాము వెన్నంటే ఉంటామన్నారు. బలమైన నాయకత్వం భూమా కుటుంబానికి ఉందని తెలిసి మా కుటుంబానికి ప్రాధాన్యత ఇచ్చారన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, ప్రధాన కార్యదర్శి లోకేష్ లు మాకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారన్నారు. నారా లోకేష్ పాదయాత్ర మూడు వేల కిలోమీటర్లు తిరిగారని ఈనెల 21వ తేదీన ఆయన పాదయాత్ర ముగుస్తుందని ఆయన పాదయాత్రకు మనము పెద్ద సంఖ్యలో వెళ్లి మద్దతు పలకాలన్నారు. ఆయన పాదయాత్ర మంచి మైలేజీ వచ్చిందన్నారు. తెలుగుదేశం పార్టీని నమ్ముకుని ఎన్నో కుటుంబాలు ఉన్నాయని త్వరలోనే వారికి మంచి రోజులు రానున్నాయని ఆమె స్పష్టం చేశారు. నంద్యాల, ఆళ్లగడ్డ లో అభివృద్ధి చేసేందుకు మనకు మంచి అవకాశం వస్తుందన్నారు. నారా లోకేష్ కు మనమంతా మద్దతు పలకాలని అఖిలప్రియ అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ హుస్సేన్ భాష, టీడీపీ నాయకులు నన్నేబై గారి జిలాన్, చింతకుంట రామ శేఖర్ రెడ్డి, మర్రిపల్లె పత్తి పాపిరెడ్డి, నాగాంజనేయులు, సిద్ధి సత్యం తదితరులు పాల్గొన్నారు.

చాగలమర్రి : స్థానిక మహబూబ్ టాకీస్ ఆవరణంలో టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎంఎస్ అన్సర్ భాష ఆధ్వర్యంలో టిడిపి నాయకులు ఆళ్లగడ్డ దివంగత ఎమ్మెల్యే శోభా నాగిరెడ్డి జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శోభా నాగిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎంఎస్ అన్సర్ భాష మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పని చేయాలన్నారు. రాబోవు 2024 ఎన్నికల్లో శోభమ్మ కుమార్తె మాజీ మంత్రి భూమా అఖిలప్రియను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో నంద్యాల జిల్లా మైనార్టీ సెల్ నాయకులు కొలిమి హుస్సేన్ వల్లి,కొలిమి మాబు షరీఫ్ , గుత్తి నరసింహులు, క్లస్టర్ ఇంచార్జ్ ముల్లా అజీమ్, ఆలంశాగారి మౌలాలి, ముల్లా గఫార్ , హనీఫ్, కొలిమి సోను , రియాజ్, నాగూర్ భాష ,మక్బూల్, కొలిమి అష్రాఫ్ , కొలిమి సాదాఫ్ ,రాజేష్, వలి, జిలేబి షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

స్టార్ ఫ్లెక్సీ ప్రింటింగ్ ను ప్రారంభించిన బైరెడ్డి

విశాలాంధ్ర- నందికొట్కూరు: స్థానిక కొత్త బస్టాండ్ సమీపంలో శనివారం నూతనంగా ఏర్పాటు చేసిన ప్రణయ్ స్టార్ట్ ఫ్లెక్సీ ప్రింటింగ్ నిర్వాహ కులు ఆర్టీసీ డ్రైవర్ భాస్కర్ కుమారులు హర్షపోగు ప్రణయ్ కుమార్, చిన్నరాజుల ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రణయ్ స్టార్ ఫ్లెక్సీ ప్రింటింగ్ నిర్వాహకులు ఆర్టీసీ డ్రైవర్ భాస్కర్ కుమారులు హర్షపోగు ప్రణయ్ కుమార్, హర్షపోగు చిన్న రాజు లు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి కి పూలతో, బాణసంచా పేలుస్తూ భారీగా స్వాగతం పలికారు. బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఫ్లెక్సీ ప్రింటింగ్ ప్రారంభోత్సవం చేస్తున్నారని సమాచారం తెలుసుకున్న అభిమానులు కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. అనంతరం నిర్వాహకులు ఆర్టీసీ డ్రైవర్ భాస్కర్ కుమారులను బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి అభినందించారు. అదేవిధంగా జీవనోపాధిగా ఎంచుకున్న ఫ్లెక్సీ ప్రింటింగ్ వ్యాపార రంగంలో దినదినాభివృద్ధికి సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గూడూరు రవికుమార్ రెడ్డి, గూడూరు శివారెడ్డి, బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అభిమానులు కార్యకర్తలు మరియు ప్రణయ్ ఫ్లెక్సీ ప్రింటింగ్ నిర్వాహకుల కుటుంబీకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

రాష్ట్ర సమాచార కమిషనర్ కు ఫిర్యాదు

విశాలాంధ్ర - ఆస్పరి : సమాచార హక్కు చట్టం కింద సకాలంలో సరైన సమాచారం ఇవ్వకపోవడంపై అట్టేకల్లు గ్రామానికి చెందిన బత్తిని జగన్మోహన్ బాబు రాష్ట్ర సమాచార కమిషనర్ కు స్పీడ్ ఫ్యాక్స్ ద్వారా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. శనివారం స్థానిక బస్టాండ్ దగ్గర స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బత్తిని జగన్మోహన్ బాబు మాట్లాడుతూ గత నాలుగు నెలలు క్రితం బిల్లేకల్లు గ్రామపంచాయతీలో జరిగిన అభివృద్ధి వనులపై ఆర్టిఐ యాక్ట్ ద్వారా గ్రామ పంచాయతీ కార్యదర్శి లక్ష్మన్న ను సమాచారం అడగడం జరిగిందన్నారు. నెల రోజులైనప్పటికీ ఎలాంటి స్పందన లేకపోవడంతో మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో సమాచార శాఖ మండల అప్పిలేట్ అధికారికి బిల్లేకల్లు గ్రామ పంచాయతీలో జరిగిన అభివృద్ధి పనులపై తనకు పూర్తి సమాచారం ఇవ్వాలని సమాచారం కోసం తిరిగి దరఖాస్తు చేసుకోవడం జరిగిందని వివరించారు. మండల స్థాయి అధికారుల నుండి కూడా ఎలాంటి సమాచారం రాలేదని వాపోయారు. అధికారుల నుంచి సరైన సమాచారం, సమాధానం రాకపోవడంతో నేరుగా రాష్ట్ర సమాచార కమిషనర్?కు స్పీడ్ ఫ్యాక్స్ ద్వారా ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు. నిజానికి, ఆర్టీఐ దరఖాస్తుకు గరిష్ఠంగా 30 రోజుల్లో సమాచారం ఇవ్వాల్సిందే. వ్యక్తి ప్రాణానికి, స్వేచ్ఛకు సంబంధించిన సమాచారమైతే గరిష్ఠంగా 48 గంటల్లోనే అందించాలని చట్టం స్పష్టం చెప్తుందన్నారు. అందుకు భిన్నంగా మండలంలో అధికారులు ఆర్టిఐ యాక్ట్ ను నిర్వర్యం చేస్తున్నారని ఆరోపించారు. లోకాయుక్త కోర్టు, హైకోర్టుకు కూడా సమాచారం కోసం ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు.

సమావేశంలో ప్రశ్నించేవారు లేరు

విశాలాంధ్ర - కౌతాళం రూరల్ : మండల సర్వసభ్య సమావేశంలో ప్రశ్నించే వారే కరువైనారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో మండల అధ్యక్షుడు అమరేష్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశానికి హాజరైన ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు సర్పంచులు హాజరయ్యారు. మండలంలోని తమ తమ గ్రామాలలో నెలకొన్న సమస్యలపై అధికారులను ప్రశ్నించే నాధుడు లేకపోయాడు. సమావేశానికి హాజరయ్యామా, పోయామా అన్నా చందంగా ప్రజాప్రతినిధుల తీరు పలువురు ఆశ్చర్యానికి గురయ్యారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించే విధంగా ప్రజాప్రతినిధులు కృషి చేయవలసి ఉంది. ప్రజా ప్రతినిధులు ఎవ్వరూ కూడా సమస్యలు సమావేశం దృష్టికి తీసుకురావకపోవడంతో అధికారులే స్వయంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించి సమావేశం ముగించడం విచారకరం. ఎంపీడీవో సుబ్బరాజు సమావేశం ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య శ్రీ పథకానికి 25 లక్షల రూపాయల వరకు పెంపుదల చేసిందన్నారు. అలాగే విద్య వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యతనిస్తుందని అన్నారు. ఉపాధి హామీ పథకంలో కూలీలకు 150 రోజుల వరకు పని దినాలను పెంచడం జరిగిందని వలసల నివారణ ధ్యేయంగా ప్రతి ఒక్కరూ తమ తమ గ్రామాలలో వలసలు పోకుండా కూలీలకు ఉపాధి పథకం యొక్క లాభాలను వివరించాలని సూచించారు. మండల ఉపాధ్యక్షుడు బజ్జిస్వామి, కో ఆప్షన్ నెంబర్ మహబూబ్ సాబ్, తాసిల్దార్ రామేశ్వర రెడ్డి, ఆయ గ్రామాల ఎంపిటిసిలు, గ్రామ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభోత్సవ కార్యక్రమాలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర - వెల్దుర్తి : ఈనెల 20వ తేదిన వెల్దుర్తి పట్టణంలో నూతనంగా నిర్మించిన సామాజిక ఆరోగ్య కేంద్రం(సిహెచ్ సి), వెల్దుర్తి నుంచి రామళ్ళ కోటకు 10 కిలోమీటర్ల మీరా నిర్మించిన వంతెనను, డబుల్లోడ్డును రాష్ట్ర ఆర్థికశాకమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే కె.శ్రీదేవి చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుంది. ఈ పనులను శనివారం సాయంత్రం ఎమ్మెల్యే కె. శ్రీదేవి, వైద్యులు బాలచంద్రారెడ్డి, మండల వైసీపీ కన్వీనర్ బొమ్మన రవీంద్ర నాథ్ రెడ్డి, జడ్పిటిసి సుంకన్నలతో కలిసి పర్యవేక్షించారు. కావున ప్రారంభోత్సవ కార్యక్రమాలకు మండలం లోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయవలసిందిగా మండలవైకాపానాయకులుపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ వెంకటే నాయుడు, కోఆప్షన్ మెంబర్ మాలిక్ భాష, ఎంపీడీవో శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

18న అగ్రిగోల్డ్ బాధితుల ధర్నా

విశాలాంధ్ర - కర్నూలు : ఈ నెల 18న అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆసంఘం జిల్లా కమిటి నాయకులు మల్లిఖార్జున, రమేష్‌లు ఒక ప్రకటనలో శనివారం తెలిపారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెల 18 వ తేదీన రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అగ్రిగోల్డ్ బాధితుల ప్రదర్శనలు, నిరసన దీక్షలు, కలెక్టర్‌కి వినతి పత్రాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. 18 సోమవారం ఉదయం గం : 10-00 లకు సి.పి.ఐ జిల్లా కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి కలెక్టర్ కార్యాలయం వరకు వెళ్లి, నిరసన తెలియజేసి, కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి జిల్లాలో వున్న ప్రతి ఒక్క అగ్రిగోల్డ్ బాధితుడు మీ దగ్గర ఉన్న ప్రతి బాండు, ఆధార్, బ్యాంక్ బుక్ జిరాక్స్ ఇవ్వవలసి వుంటుందని తెలిపారు. కానుక అగ్రిగోల్డ్ కష్టమర్స్, ఏజెంట్లు ఈ కార్యక్రమంలో తప్పక పాల్గొనాలని కోరారు.

విద్యాబుద్ధులు నేర్చుకోవాలి

విశాలాంధ్ర - పత్తికొండ : బాలికలు క్రమశిక్షణతో కూడిన విద్యాబుద్ధులు నేర్చుకోవాలని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వెంకమ్మ సూచించారు. శనివారం జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాలలో విద్యార్థినిల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల తల్లి,దండ్రులు తమ పిల్లలను ప్రతిరోజు పాఠశాలకు క్రమం తప్పకుండా పంపించాలన్నారు. పదవ తరగతి విద్యార్థి నీలు ఉపాధ్యాయులు చెప్పే పాఠ్యాంశాలను శ్రద్ధగా విని మంచి ఉత్తీర్ణత ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు, తల్లి,దండ్రులు పాల్గొన్నారు.

టీడీపీని నమ్మి మోసపోవవద్దు- ఎమ్మెల్యే

విశాలాంధ్ర - పెద్దకడబూరు : టీడీపీ మాయ మాటలు నమ్మి మరోమారు మోసపోవద్దని ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి హితవు పలికారు. శనివారం మండల పరిధిలోని హెచ్ మురవణి గ్రామంలో గ్రామ సర్పంచ్ జానకమ్మ, వైసీపీ నేత దేవదానం ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గురించి, వాటి లబ్ధి గురించి అడిగి తెలుసుకున్నారు. అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందకపోతే తన దృష్టికి తీసుకొని రావాలని, తప్పకుండా న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. రాబోయే రోజుల్లో సంక్షేమ పథకాలు అందాలంటే 2024లో ముఖ్యమంత్రిగా మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. మీ వెన్నంటి ఉండే నాయకులను ఎమ్మెల్యేగా ఆదరించాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఘనత సీఎం జగన్ కే దక్కిందన్నారు. సంక్షేమ పథకాల ఫలాలను మధ్య దళారి వ్యవస్థ లేకుండా నేరుగా లబ్దిదారుల ఖాతాలకే జమ చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ యువజన విభాగం రాష్ట్ర నాయకులు ప్రదీప్ రెడ్డి, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, సచివాలయ జేఏసీ కన్వీనర్ రవిచంద్రారెడ్డి, గ్రామ సర్పంచులు రామాంజనేయులు, చంద్రశేఖర్, వైసీపీ నాయకులు గజేంద్రరెడ్డి, పూజారి ఈరన్న, రఘురామ్, విజేయేంద్రరెడ్డి, ముక్కరన్న, అర్లప్ప, యల్లప్ప, ఎంపీడీఓ ప్రభాకర్, ఏఈలు మల్లయ్య, సాయికుమార్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

వికసిత్ భారత్ సంకల్ప యాత్ర సభలో సర్పంచ్ ప్రోటోకాల్ పై ఆందోళన

విశాలాంధ్ర - కోడుమూరు : నియోజకవర్గ కేంద్రమైన కోడుమూరు పట్టణంలోని స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ మైదానంలో జరిగిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర సభ శనివారం మధ్యాహ్నం జరిగింది. సమావేశానికి కేంద్ర మంత్రి దేవాన్ష్ చౌహాన్ తదితర బిజెపి నాయకులు హాజరయ్యారు. సమావేశంలో వేదికపైకి ప్రోటోకాల్ మేరకు గ్రామ సర్పంచ్ భాగ్యరత్నను ఆహ్వానించడంలో అధికారుల అవలంబించిన తీరును నిరసిస్తూ గ్రామ సర్పంచుల సంఘం అధ్యక్షుడు బిర్రు ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో సర్పంచులు ఆందోళన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సర్పంచులకు ఇవ్వాల్సిన నిధులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ మేరకు 15 ఆర్థిక సంఘం నిధులు కేటాయించాలని కోరుతూ కేంద్రమంత్రికి వినతి పత్రం సమర్పించేందుకు సభా వేదికకు వచ్చినట్లు వారు పేర్కొన్నారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గ్రామ సర్పంచులకు 15వ ఆర్థిక సంఘం నిధులను మంజూరు చేయడంలో అవలంబిస్తున్న తీరుకు వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేస్తూ వారు సభ వేదిక వద్ద కొద్దిసేపు నిరసన కార్యక్రమాలను చేపట్టారు.ఈ సందర్భంగా నిరసన చేస్తున్న సర్పంచ్ సంఘం నాయకులను పోలీసులు అరెస్టు చేసి స్థానిక పోలీస్ స్టేషన్ తరలించారు.